# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## కేంద్ర కమిటి

## పత్రికా ప్రకటన

# రైతాంగ భూముల కోసం సాగుతోన్న విశాల ప్రజా పోరాటాలతో

# ప్రజా యుద్ధ గెరిల్లా చర్యలను పూర్తిగా సమన్వయించండి!

భారతదేశం నేటికీ ప్రధానంగా వ్యవసాయిక దేశమే. దేశంలోని మెజార్టీ ప్రజలు వ్యవసాయంపై ఆధారపడే తమ బతుకుతెరువు సాగిస్తున్నారు. రైతాంగంలో మెజార్టీ మార్జినల్ రైతాంగమే ఉన్నారు. వీరందరి జీవితాలను కడతేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం పదే పదే భూసేకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడుతూ వస్తున్నది. ఈ బిల్లును ఖండిస్తూ ఈ బిల్లు చట్టరూపం తీసుకోకుండా ఎన్‌డిఎ ప్రభుత్వంపై అన్ని విధాల ఒత్తిడి పెంచాలనీ, మోదీ కుట్రలను ఓడించాలనీ మా పార్టీ అన్ని ప్రజాస్వామిక, అభ్యుదయ సెక్యులర్, విప్లవ రాజకీయ పార్టీలను కోరుతోంది. దేశ వ్యాప్తంగా రైతాంగం ఈ బిల్లుకు వ్యతిరేకంగా తమ పోరాటాలను ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నది. నిన్నటి యుపిఎ ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక భూసేకరణ చట్టాన్ని నేటి బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం, దేశ ప్రధాని మోదీ తమ మేక్ ఇన్ ఇండియా విధానాలకు అనుకూలంగా పూర్తిగా సామ్రాజ్యవాదుల, బహుళజాతి కార్పొరేషన్‌ల ప్రయోజనాలను ఈడేర్చే విధంగా తయారు చేసి అతి దూకుడుగా చట్ట రూపం ఇవ్వడానికి ఉవ్విళ్లూరుతోంది. దోపిడీ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా రైతాంగం మాత్రం తమ భూముల కోసం, ఆదివాసీలు తమ జల్-జంగల్-జమీన్ కోసం తెగించి పోరాడాలనీ మా పార్టీ పిలుపునిస్తూ, మీకు పూర్తిగా అండగా మా పిఎల్‌జిఎ నిలుస్తుందని స్పష్టం చేస్తోంది.

ప్రస్తుత భూసేకరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా రైతాంగం పోరాడుతున్నారు. వివిధ రాజకీయ పార్టీలు, అనేక ఎన్‌జిఒలు, రైతు సంఘాలు, ఆదివాసీ సంస్థలు, ప్రజాస్వామికవాదులు ఆ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుపుతూంటే దేశ ప్రధానీ, భారీ పెట్టుబడుల మానసపుత్రుడు మోదీ తాజాగా మూడు దేశాల పర్యటనలు జరిపి డజన్‌ల కొద్దీ ఒప్పందాలతో స్వదేశం తిరిగి వచ్చాడు. దేశం పోరాట జ్వాలలతో అట్టుడికిపోతోంటే, మోదీ గారు మాత్రం విదేశాలలో రసవత్తరమైన ఉపన్యాసాలు చేస్తూ భారత దేశాభివృద్ధి వారి పెట్టుబడులపై ఆధారపడి ఉందంటూ దేశంలో పరిశ్రమల నిర్మాణానికి పూనుకోవాలనీ వేడుకోసాగాడు. వారికి మానవ వనరులతో సహా అన్ని వనరులను అందిస్తాననీ హామీలు ఇచ్చి వచ్చాడు. 65 శాతం యువత భారత్‌లో తప్ప ప్రపంచంలో ఎక్కడా లేదంటూ, వారి శ్రమశక్తిని మీరు స్వేచ్ఛగా దోచేయవచ్చన్నాడు. అత్యంత వినాశకరమైన పరమాణు రియాక్టర్ల ఒప్పందాలతో సహా వేలాది బిలియన్‌ల డాలర్ల ఒప్పందాలు కుదుర్చుకున్నాడు. అవి మన దేశంలో అమలు కావడం అంటే మన దేశం మరో విడుత పూర్తిగా సామ్రాజ్యవాదుల కబంధ హస్తాలలోకి వెళ్లడమే. అందుకే ఐయంఎఫ్ అధినేత మన దేశాన్ని తెగపొగడుతూ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోన్న అమెరికా, యూరప్ దేశాల పెట్టుబడులకు భారతదేశం 'బంగారు భూమి' అంది. సామ్రాజ్యవాద దేశాల అధినాయకుడు ప్రపంచ ప్రజల నంబర్ వన్ శత్రువు అమెరికా అధ్యక్షుడు ఒబామా టైం పత్రికలో ఏకంగా ఒక వ్యాసం రాస్తూ కాషాయీకరణను, కార్పొరేటీకరణను అద్భుతంగా జోడిస్తున్న కెమిస్టుగా పేర్కొన్నాడు. దేశంలోని విశాల ప్రజారాశులు మోదీ గారిని తీవ్రంగా నిరసిస్తూంటే దోపిడీ వర్గాలు మాత్రం కితాబులు ఇస్తున్నాయి. వర్గనీతిని అర్థం చేసుకోవడానికి ఈ మాత్రం సరిపోతుంది. నిన్నటి యుపిఎ, నేటి ఎన్‌డిఎల సామ్రాజ్యవాద ప్రాయోజిత ఆర్థిక విధానాలను ఓడించడానికి పోరాటం వినా మరో మార్గమే లేదు. ఈ విధానాలను ఓడించడానికి మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలన్నింటా రైతులు, ఆదివాసీలు అగ్రభాగాన నిల్చి పోరాడుతున్నారు. ఈ పోరాటాలను అణచడానికి మోదీ ప్రభుత్వం ఓజిహెచ్-మూడవ దశను తీవ్రం చేసింది. కోబ్రా కమెండోలు సహితం అన్ని రకాల కమాండోల, ఎస్‌టిఎఫ్‌ల, అర్ధ సైనిక బలగాల దాడుల నుంచి వారిని కాపాడడానికి అత్యంత సమన్వయంతో గత ఆరుమాసాలుగా మా పిఎల్‌జిఎ గెరిల్లాలు తమ ఎత్తుగడలపర ఎదురుదాడులను సాహసంతో కొనసాగిస్తున్నారు. ఈ దాడులలో మా ప్రియమైన గెరిల్లా సహచరులు దస్రు, చైతు, రాకేశ్, చుక్కులతో సహా మరో ముగ్గురు కామ్రేడ్స్ అమరులయ్యారు. ఈ దాడులను తమ పూర్తి అండదండలను అందిస్తున్న విప్లవ ప్రజానీకానికి మా పార్టీ విప్లవాభివందనాలను తెలుపుతోంది.

ఈ సంవత్సరారంభంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్ పోలీసు ఉన్నతాధికారుల దీక్షాంత సమావేశంలో మాట్లాడుతూ బస్తర్‌ను నక్సల్ రహితంగా చేయాలనడం, ఆ వెంటనే రాష్ట్ర డిజిపి ఆ రోజులు ఎంతో దూరం లేవన్న పిదప యావత్తు దండకారణ్యంలో ఎడతెరపిలేని విధంగా పోలీసు, అర్ధసైనిక బలగాల దాడులు తీవ్రం అయ్యాయి. పార్టీ నేతల తలల వెలలు పెంచుతూ ముమ్మరమైన ప్రచార కేంపెయిన్ పోలీసులు చేపట్టారు. వీటిని దేశ ప్రజల, ఆదివాసీల అండదండలతో ఎదుర్కోవడం మినహా మరేదారి లేకుండా పోతోన్న పరిస్థితులలో ఎత్తుగడలపర ఎదురుదాడులు తప్పడం లేదు.

2014 నవంబర్ 21 కసాలపాడ్-1(సుక్మా జిల్లా)లో 9 మంది, డిశంబర్ 1 కసాల్‌పాడ్-2(సుక్మా జిల్లా)లో 30 మంది, డిశంబర్ 22 దేచిలిపేట వద్ద ఫారెస్ట్‌వారి నుంచి 3 ఆయుధాలు స్వాధీనం(గడ్‌చిరోలి జిల్లా), 2015 జనవరి 5 నాడు పఖంజూర్‌లో భాజపా నాయకుడు మంతూరాం పవార్ సెక్యూరిటీ గార్డుల నుంచి 6 ఆయుధాలు స్వాధీనం (కాంకేర్ జిల్లా), ఫిబ్రవరి-3 నాడు మర్కుకోల పరిసరాలలో సిఎఫ్ బలగాలపై మాటుదాడిలో 4గురు (నారాయణపుర్ జిల్లా), మార్చి 22 నాడు సి-60 కమాండోలపై మూస్‌పర్శి అడవుల్లో మాటుదాడిలో 4గురు

(కాంకేర్ జిల్లా), ఏప్రిల్ 13 నాడు పిడిమేల్ వద్ద మాటుదాడిలో 12 మంది (సుక్మా జిల్లా), ఏప్రిల్ 12 నాడు బురుబుషి గనుల తవ్వకాలకు వ్యతిరేకంగా 18 వాహనాలు దగ్ధం (కాంకేర్ జిల్లా), అదే రోజు బిఎస్ఎఫ్ జవాను ఒకరిని ఖతం చేశారు. కిరందుల్ వద్ద యంపివి వాహనం విస్ఫోటనకు గురై ఎస్‌టిఎఫ్ బలగాలు 18 మంది మరణించడమో, గాయపడడమో జరిగింది. ఇవే ఘటనలు కాకుండా ప్రజలు ఎక్కడికక్కడే తమ నిరసనను, ప్రతిఘటనను వివిధ రూపాలలో వ్యక్తం చేస్తున్నారు.

పైన పేర్కొన్న దాడులను అత్యంత సాహసంగా పోరాడి జయప్రదం చేసిన వీర పిఎల్‌జిఎ గెరిల్లాలకు విప్లవాభినందనలు. ఏప్రిల్ 6 నాడు జరిగిన పిడిమేల్ దాడిలో మావోయిస్టులు 35 మంది చనిపోయి 15 మంది గాయపడ్డారనీ లొంగిపోయిన రామా సోడీ అనే యువకునితో చెప్పించడం బస్తర్ ఐజి, ఎస్‌ఆర్‌పి కల్లూరి కథనాలకు పూర్తిగా సరిపోయింది. వాస్తవానికి ఆ పోలీసుల చావు అధికారుల మధ్య కుమ్ములాటలను పూర్తిగా బట్టబయలు చేయడంతో, దానిని తెరమరుగు చేయడానికి రామా సోడిని తెరకెక్కించారు. వాస్తవంగా ఇప్పటికే ఆ దాడిలో పోలీసులను గెరిల్లాలు 2 కిలో మీటర్లు పరుగు తీయించారనీ, గాయపడి ఆసుపత్రిపాలైన పోలీసు జవాను మీడియా ద్వారా ప్రజలకు అసలు వాస్తవాలు విప్పి చెప్పిన తర్వాత పోలీసులు తమ పరువు కాపాడుకునే కసరత్తులో భాగంగా ఇలాంటి క్రూర హాస్యాలతో ముందుకు రావడం కొత్తేమీ కాదు. ఈ గెరిల్లా దాడులే కాకుండా పోలీసు ఏజంట్లుగా మారి ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారిన దుష్ట శక్తులను అక్కడక్కడ నిర్మూలించక తప్పలేదు. ఈ మొత్తం కాలంలో పోలీసులు బూటకపు ఎదురు కాల్పులలో దాదాపు రెండు డజన్ల మందిని హత్య చేశారు. పోలీసు హత్యలను, అరాచకాలను వ్యతిరేకిస్తూ చింతగుప్ప, రేవాల్ మొదలైన గ్రామాల ప్రజలు తీవ్ర దుఃఖంతో తమ ఆగ్రహావేశాలను ప్రకటించారు. పోలీసులు అడవుల్లో కార్డెన్ అండ్ సెర్చ్ దాడులను తీవ్రం చేసి అడవులను జల్లెడ పడుతున్నారు. అయినప్పటికీ ప్రజలు విప్లవోద్యమానికి పూర్తిగా అండగా నిలిచి తమ జల్-జంగల్-జమీన్-ఇజ్జత్-అధికార్ కోసం పోరాడుతున్నారు.

ప్రజలారా!

ఏప్రిల్ 25 నుంచి మే 1 వరకు మా పార్టీ చేపట్టిన పోరాట వారాన్ని జయప్రదం చేయాల్సింగా విజ్ఞప్తి చేస్తున్నాం. దేశ వ్యాప్తంగా రైతాంగం, ఆదివాసీలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం, భూసేకరణ బిల్లుకు వ్యతిరేకంగానూ పోరాడుతున్నారు. వారితో విప్లవోద్యమ ప్రాంతాల రైతాంగం, ఆదివాసీలు సహా విశాల ప్రజారాశులు భుజం భుజం కలిపి పోరాడాల్సిందిగా పిలుపునిస్తున్నాం. ప్రజల ఆస్తులను కబళించడానికి వస్తున్న మేక్ ఇన్ ఇండియా వకాల్తాదారులను, యంయన్‌సిలను తన్ని తరమాల్సిందిగా కోరుతున్నాం. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ భారీ పెట్టుబడుల రక్షణలో తుపాకులను ఎక్కుపెడుతోన్న పోలీసు, అర్ధ సైనిక బలగాల దాడులను ప్రజా పోరాటాలతో గెరిల్లాలు సమన్వయించుకోవాలనీ పిలుపునిస్తున్నాం.

కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి, పాత్రికేయ, రచయిత, కళాకారులారా!

దోపిడీ ప్రభుత్వాలు ఎల్‌పిజి విధానాలను తలకెత్తుకున్న నాటి నుంచి దేశంలో దాదాపు 3 లక్షల రైతులు వ్యవసాయ సంక్షోభం ఫలితంగా ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇక ఇప్పుడు మోదీ దూకుడు విధానాలతో చేపడుతున్న భూసేకరణ బిల్లు చట్టంగా మారితే మరెంతో తీవ్రమవుతాయనడానికి తాజాగా ఢిల్లీలో జరిగిన గజేంద్ర సింగ్ ఆత్మహత్యే హెచ్చరిస్తున్నది. దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పిఎల్‌జిఎ నాయకత్వంలో పోరాడాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడవద్దని రైతాంగానికి మా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

- ❖ ఏప్రిల్ 25 నుంచి మే 1 వరకు పోరాట వారాన్ని పాటించండి!
- ❖ దున్నేవారికే భూమి - విప్లవ రైతాంగ కమిటీలకే అధికారం నినాదంతో విప్లవోద్యమ ప్రాంతాలలో ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించండి!
- ❖ ప్రజాపోరాటాలలో ప్రజా విముక్తి సైన్యం పూర్తిగా అండగా నిలవాలి. భూ కబ్జాలకు వచ్చేవారిని తన్ని తరమండి!
- ❖ ప్రజలపై జరుగుతున్న అన్ని రకాల అణచివేత చర్యలను గట్టిగా ప్రతిఘటించండి!

**విప్లవాభివందనాలతో**



**అభయ్**

**అధికార ప్రతినిధి**

**కేంద్ర కమిటి**

**22 ఏప్రిల్ 2015** **భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు**